18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 31 మార్చి 2025 | పేజీలు 8

## ఒంటిమిట్ట రామయ్య కల్యాణానికి ముఖ్యమంత్రికి టీటీడీ చైర్మన్, ఈఓ ఆహ్వానం

**తిరుమల, మేజర్‌న్యూస్:** ఒంటిమిట్ట కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11వ తేదీ నిర్వహించే స్వామి వారి కల్యాణోత్సవానికి విచ్చేయాలని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ జె.శ్యామలరావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రిని కలిశారు. బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందించారు.



## డిప్యూటేషన్లు రద్దు చేసినా...

### ప్రేక్షక పాత్రలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి.. ఏళ్ల తరబడి ఒకే చోట తిష్ట వేసిన ఉద్యోగులు


# జిల్లాలో కదలని వైద్యులు, వైద్య ఉద్యోగులు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** వైద్య ఆరోగ్యశాఖలో డిప్యూటేషన్లను రద్దు చేస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వులు తమకు వర్తించవు అన్నట్లుగా తిరుపతి జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే వైద్యులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో తిష్ట వేసిన ఒకరిద్దరూ అధికారులు చెయ్యి తడపనిదే ఫైలు ముందుకు కదపటం లేదని సత్యం జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది అందరికీ తెలిసిందే... తన కార్యాలయం పైనే అవినీతి ఆరోపణలు వస్తున్నాయి అన్న విషయం తెలిసినప్పటికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఏమీ తెలియనట్టు వ్యవహరించడం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు. గతంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా పనిచేసిన శ్రీహరి పీరియడ్‌లో లక్షలాది రూపాయలు ముట్టజెప్పి డిప్యూటేషన్ల డ్యూటీలను వైద్యులు, సిబ్బంది వేయించుకున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. శ్రీహరి తాను పనిచేసిన హయాంలో భారీ అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు కార్యాలయంలో పనిచేసే సిబ్బంది చెబుతున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీహరి బదిలీ అయినప్పటికీ ఆయన అనుచరగణం, శిష్య బృందమంతా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోనే తిష్ట వేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని శ్రీహరికి చేరవేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖలో ఉన్న డిప్యూటేషన్లను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం అయితే జీవో జారీ చేసింది కానీ తిరుపతి జిల్లాలో సుమారు 25మందికి పైగా డిప్యూటేషన్లను రద్దు చేసినప్పటికీ వారి వారి స్థానాల్లో యధావిధిగా విధులు నిర్వహిస్తున్నారు. కొత్తగా వచ్చిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బాలకృష్ణ నాయక్ కూడా ముడుపులు ముట్ట జెప్పడంతోనే ఆయన మిన్నకుండిపోయారు అనేది సమాచారం.

**ప్రభుత్వ లక్ష్యా నికి తూట్లు**

కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో వైద్యులు సిబ్బంది ప్రజలకుఅందు బాటులో ఉండి సేవలు అందించాలన్నా లక్ష్యంతో నియమించారు. వైద్యులు, ఉద్యోగులు గ్రామీణ ప్రాంతాలలో

మిగతా 2లో





## భక్తులను విశేషంగా ఆకట్టుకున్న పుష్పాలంకరణ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని టీటీడీ ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫల, పుష్పాలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇందుకోసం 8 టన్నుల సాంప్రదాయ పుష్పాలు, కట్ ఫ్లవర్స్ ఉపయోగించారు.శ్రీవారి ఆలయం లోపల

మిగతా 2లో





## నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ఉగాది శుభాకాంక్షలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలకు అంతా మంచే జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు మరింతగా సేవలు చేసి మరొక్కసారి ఇది మంచి ప్రభుత్వమని నిరూపించుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలుగు నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులకు ఎన్డీఏ కూటమి నేతలు, అధికారులు, స్థానికులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. రుయా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జనసేన సీనియర్ నాయకులు కిలారి రోశయ్యలు ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు తమ్మినేని వెంకటేశ్వర రావు, రాజా రెడ్డి, మహేష్ యాదవ్, బత్తిన మధు, ఆముదాల

మిగతా 2లో

## మహిళా మెడలో బంగారు గొలుసు చోరీ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ జరిగిన సంఘటన శనివారం రాత్రి గంగిరెడ్డిపల్లి సమీపంలోని పైపులు ఫ్యాక్టరీ వద్ద చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు నెత్త కుప్పం గ్రామానికి చెందిన గంగ రత్నమ్మ ఉగాది పండుగను పురస్కరించుకుని మామిడి ఆకులు వేపపూత తిరుపతిలో విక్రయించుకొని తిరిగి స్వగ్రామానికి వస్తుండగా గంగిరెడ్డిపల్లి సమీపంలోని పైపులు ఫ్యాక్టరీ వద్ద దొంగలు ద్విచక్ర వాహనానికి అడ్డంగా నేరుకున్నారు. గంగ రత్నమ్మ కుమారుడు శేఖర్ వాహనాన్ని స్లో చేశారు ఇదే అదునుగా భావించి దుండగులు ద్విచక్ర వాహనాన్ని కిందకి దొర్లించి దొంగ రత్నమ్మ మెడలోని సుమారు నాలుగు సవరాలు బంగారు గొలుసు, ఒక సవరం కాసులు లాక్కొని వెళ్లిపోయారు. బాధితులకు గాయాలు కావడంతో అటువైపుగా వస్తున్న వాహన చోధకులు గమనించి 108 వాహనంలో తిరుపతి రొయ్య హాస్పిటల్‌కు తరలించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఇఫ్తార్ విందులో డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం 6:30 గంటలకు స్థానిక జీవకోనలోని మసీదులో ఇఫ్తార్ విందులో దళిత ముస్లిం సోదరులతో కలిసి ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ హజరత్ మహమ్మద్ మొహాని 1949లో మొట్టమొదట దళిత ముస్లిం ఇఫ్తార్ విందు తిరుపతిలోని జీవకోనలో ప్రారంభించారని తెలిపారు. దీని ముఖ్య ఉద్దేశం. కులం, మతం వివక్షత లేకుండా ప్రతి ఒక్కరూ సోదర భావంతో సమానత్వంతో మెలగాలని ఆయన తెలియజేశారు. ఏఎం జేఏసీ జాతీయ అధ్యక్షులు రఫీ హిందుస్తానీని ముస్లిం సోదరులు అందరూ కలిసి దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు.



## అరవ జయపాల్‌కు ఉగాది విశిష్ట పురస్కారం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** విద్య, సాహిత్యం, జర్నలిజం, సమాజసేవా రంగాల్లో మూడు దశాబ్దాలుగా విశేష సేవలందిస్తున్న కవి, ప్రజాకళావేదిక చైర్మన్ అరవ జయపాల్‌కు ఉగాది విశిష్ట పురస్కారం లభించింది. విశ్వావసు నామ ఉగాది వేడుకల సందర్భంగా ఆదివారం "వే ఫౌండేషన్" ఆధ్వర్యంలో దుశ్శలువా కప్పి జ్ఞాపిక అందించారు. పూలమాల వేసి ప్రశంసా పత్రం ఇచ్చి ఘనంగా సత్కరించారు. తిరుపతిలోని యూత్ హాస్టల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వే ఫౌండేషన్ ప్రతినిధులు, పలువురు కవులు, కళాకారులు, సాహిత్య అభిమానులు పాల్గొన్నారు. ఉగాది విశిష్ట పురస్కారం అందుకున్న అరవ జయపాల్‌ను పలువురు ప్రత్యేకంగా అభినందించారు. తన సేవలను గుర్తించిన అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో కార్యక్రమాలు నిర్వహిస్తానన్నారు.



## నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ శ్రీకాళహస్తి పట్టణంలో ఉగాది పర్వదినం సందర్భంగా జరిగిన వివిధ కార్యక్రమంలో కోలా ఆనంద్ పాల్గొన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలకు బీజేపీ నేత కోలా ఆనంద్ ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. వసంతకాలంలో జరుపుకునే ఈ నూతన సంవత్సరం పండుగ దేశంలో సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తుందని కోలా ఆనంద్ ఈ సందర్భంగా తెలియజేశారు. తీపి, చేదు, పులుపు, వగరు, ఉప్పు, కారం వంటి షడ్రుచుల సమ్మేళనమే ఉగాది పచ్చడని కోలా ఆనంద్ తెలిపారు.





తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా పుష్పపల్లకీలో ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఓజిలి మండలంలోని ముస్లిం సోదర సోదరీమణులకు తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ దార అంకయ్య రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ పర్వదినం అన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు. ఈ పర్వదినం అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. నేడు రంజాన్ పండుగను జరుపుకొంటున్న ముస్లిం సోదరులు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## డెప్యూటేషన్లు రద్దు చేసినా.. జిల్లాలో కదలని వైద్యులు, వైద్య ఉద్యోగులు

(మొదటిపేజీ తరువాయి)

అందు బాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందిస్తే అంతో ఇంతో వారి ఆరోగ్యాలను కాపాడిన వారవుతారు. కానీ ఉద్యోగులు సిబ్బంది మాత్రం అవేవీ తమకు పట్టవు అన్నట్లుగా వ్యవహరిస్తున్నట్లు గ్రామీణ ప్రాంత ప్రజలే చెబుతున్నారు. అంతేకాకుండా గతంలో జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా పనిచేసిన శ్రీహరి హయాంలో ఒక ప్రత్యేక స్పెషల్ టీం ఏర్పాటు చేసుకొని ప్రైవేట్ హాస్పిటల్లో అనుమతులు, మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదా అని తనిఖీలు చేయడము చేస్తుండేవారని తెలిసింది. ఆ టీంతో పాటు మానిటరింగ్ సెల్ పేరుతో మరి కొంతమంది వైద్యులను డిప్యూటేషన్ల పేరుతో వారి నుంచి భారీగా డబ్బులు తీసుకొని జిల్లా కార్యాలయంలో విధులు నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేశారని ఆరోపణలు కూడా ఉన్నాయి.

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో...** తిరుపతిలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కొంతమంది యుడిసిలు ఏళ్ల తరబడి అక్కడే తిష్ట వేసి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వారు డ్యూటీ చేయాల్సిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లకుండా కేవలం డిప్యూటేషన్ లో పేరుతో అధికారి కనుసనల్లో ఇక్కడే మకాం వేసి వివిధ పనులపై వచ్చే వైద్య ఆరోగ్య సిబ్బంది చేత డబ్బులు తీసుకొని పనులు చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఏది ఏమైనా తిరుపతి జిల్లాలో డిప్యూటేషన్లను రద్దు చేసినప్పటికీ 25 మంది దాకా వైద్యులు సిబ్బంది డిప్యూటేషన్ ఉన్న ప్రాంతం నుంచే విధులు నిర్వహించడం గమనార్హం.

**మూవ్‌మెంట్ ఆర్డర్ కోసం డబ్బులు ఇవ్వాల్సిందే...** తిరుపతిలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో పనిచేసే ఓ సీనియర్ అసిస్టెంట్ ఇటీవల పదోన్నతులు పొందిన ఏఎన్ఎంలకు మూమెంట్ ఆర్డర్లు ఇచ్చేందుకు ఒక్కొక్కరి నుండి 1500 రూపాయలు లంచం తీసుకున్నారని ఏఎన్ఎం సిబ్బంది బహిరంగంగా చెబుతున్నారు. నెల్లూరు జిల్లా నుంచి తిరుపతి జిల్లాకు సుమారు 150 మంది దాకా పదోన్నతి పొందిన ఏఎన్ఎంలు తిరుపతి జిల్లాకు కేటాయించారు. వారందరికీ మూమెంట్ ఆర్డర్ కోసము ఒక్కొక్కరి నుండి 1500 వసూలు చేశారనే విషయం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది అందరికీ తెలిసిందే. తన కార్యాలయం పై ఇన్ని అవినీతి ఆరోపణలు వస్తున్నప్పటికీ ఇవేమీ తనకు తెలియదు వ్యవహరించడం కోసం మెరుపు.

**డెప్యూటేషన్లను రద్దు చేశాం...** జిల్లాలో 27 మంది డిప్యూటేషన్లను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు డిప్యూటేషన్లను రద్దు చేశాం... ఒకవేళ ఎవరైనా డిప్యూటేషన్ వేసిన ప్రాంతాలలో పని చేస్తుంటే అటువంటి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటాం.

**డాక్టర్ బాలకృష్ణ నాయక్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి, తిరుపతి**

## భక్తులను విశేషంగా ఆకట్టుకున్న పుష్పాలంకరణ

(మొదటిపేజీ తరువాయి)

విభిన్న రకాల పండ్ల గుత్తులు, అపు రూపమైన ఉత్తమజాతి పుష్పాలతో శ్రీవారి ఆలయాన్ని ఆకర్షణీయంగా రూపొందించారు. ఆలయం వెలుపల గొల్ల మండపం పక్కన ఏర్పాటు చేసిన పల్లకిలో శయనిస్తున్న శ్రీనివాసుడి ఇరువైపుల గరుఖ్మంతుడు, హనుమంతుడి రూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉగాది రోజున ప్రకృతిని ఆస్వాదిస్తున్న రాధాకృష్ణులు, వేణుగానం చేస్తున్న చిన్నికృష్ణుడు, తోటలో మిత్రులతో కలిసి మామిడి పండ్లను తింటున్న చిన్నికృష్ణుడు, బాలరాముడు, ఆంజనేయుడు వంటి రూపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయం బయట భక్తులు తమ సెల్ ఫోన్లలో ఈ ఫలపుష్ప ఆకృతులతో ఫొటోలు దిగుతూ ఉల్లాసంగా గడిపారు.



## నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ఉగాది శుభాకాంక్షలు

(మొదటిపేజీ తరువాయి)

తులసి, కెవి రమణ, హరి శంకర్, బాబ్జీ, జీవకోన సుధా, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, కెఎంకే లోకేష్, ఆముదాల వెంకటేష్, కిరణ్ రాయల్, సుబ్బు యాదవ్, పోటుకూరు ఆనంద్, నీలాద్రి, రాజేష్ ఆచ్చారి, రాధ, సూర్య కుమారి, శిరీష, బుజ్జి, బుచ్చిబాబు, మునస్వామి, సరితా నాగరాజు, రూపేష్ రాయల్ పాల్గొన్నారు.







## ఉగాది పర్వదినం సందర్భంగా విశేష పూజలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామం లోని ఆదివారం పట్టాభిరామాలయంలో విశేష పూజలు నిర్వహించారు. కసిరెడ్డి అమరేంద్ర రెడ్డి మాలిని దంపతులు ఉభయ కర్తలుగా వ్యవహరించారు. ప్రధాన అర్చకులు దీవి అనంతబాబు మాట్లాడుతూ లోక క్షేమాన్ని కోరి, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని సకల సౌభాగ్యాలతో సమాజం పరిఢ విల్లాలని ఉగాది పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు పుష్పాలంకరణ జరిపినట్లు తెలిపారు. స్వామివారి దర్శనార్థం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు పూజలు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణంలోని శ్రీఅభయ ఆంజనేయస్వామి ఆలయంలో పలువురు భక్తులు ఉగాది పూజలు నిర్వహించారు. ఆదివారం శ్రీవిశ్వావసు తెలుగు నూతన సంవత్స రాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శ్రీకాళహస్తి మార్గంలో ప్రసిద్ధిగాంచిన శ్రీఅభయ ఆంజనేయ స్వామిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాదిని పురస్కరించుకుని ఆలయ ధర్మకర్త నాగభూషణం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయంలో ఉదయం నుంచే భక్తులు తాకిడి అధికమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆంజనేయస్వామి వారికి పూజారులు ప్రత్యేక అభిషేకం నిర్వహించి వివిధ పుష్పాలతో, తమలపాకుల మాలతో అలంకరించారు. ఆల యాన్ని సందర్శించిన భక్తులందరికీ నిర్వాహకులు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.



## ఎస్ఐని సన్మానించిన హ్యూమన్ రైట్స్ సభ్యులు

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం సానిక పోలీస్ స్టేషన్లో ఉగాది సందర్భంగా ఆదివారం జాతీయ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు ఢిల్లీ బాబు, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ సభ్యులు ఎస్సై సుమన్‌ను పూలమాల వేసి సాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ఏదైనా, సమస్య లుంటే వాటిని అధికారులు దృష్టి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అందులో హ్యూమన్ రైట్స్ సభ్యులు ముందు ఉంటామని తెలిపారు. ప్రజలకి, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాలకృష్ణయ్య, చంద్ర శేఖర్, వెంకట ముని, మండల డైరెక్టర్ శాంతి కుమార్, సభ్యులు ప్రభాకర్ ఆలీ అబ్బాస్, జవహర్, తదితరులు పాల్గొన్నారు.




## పాస్టర్ ప్రవీణ్‌కి క్రైస్తవ విశ్వాసుల నివాళి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** చౌడేపల్లె లద్దిగంలోని సియస్ఐ చర్చీలలో గత వారము మరణించిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి సంఘ పాస్టర్ రేవ నోయల్ విజయ్ భూషణ్‌తో పాటు సంఘ సభ్యులు అందరూ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళి ఘటిం చారు. కొవ్వొత్తులతో సంతా పం తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి స్థానిక సి.యస్.ఐ చర్చి విజయ్ భూషణ్ సంఘ కార్యదర్శి ప్రసాద్ బాబు సంఘపెద్దలు లాజర్ పాల్గొన్నారు.



## ఏప్రిల్ 1 నుండి సదరం స్లాట్ ప్రారంభం

### డీసీహెచ్ఎస్ డా.ప్రభావతి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వానికి దివ్యాంగుల పెన్షనర్ల సంఘాలు విజ్ఞప్తుల మేరకు సదరం వెరిఫికేషన్‌తో పాటు స్లాట్లను తిరిగి ప్రారంభించి అర్హులైన వారికి సర్టిఫికెట్లు అందజేయుటకు 2025, ఏప్రిల్ 1వ తేదీ నుండి ఈ సేవలు అమల్లోకి వస్తాయని డిసి హెచ్ ఎస్ డా.ప్రభావతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్లాట్లు ఏరియా ఆసుపత్రి, పలమనేరులో ప్రతి మంగళవారం అందుబాటులో ఉంటాయని వారు ఓ ప్రకటనలో తెలిపారు.

## వాణిజ్య ఉత్పత్తులతో అధిక ఆదాయం

**గూడూరు, మేజర్‌న్యూస్:** వేరుశనగ సాంప్రదాయ సాగుతోపాటు వాణిజ్య ఉత్పత్తులతో అధిక ఆదాయం పొందవచ్చని డాక్టర్ రమేష్ బాబు పేర్కొన్నారు. ఆదివారం గుమ్మళదిబ్బ గ్రామంలో వేరుశనగ ట్రేడ్ ఫెయిర్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మన ప్రాంతంలో పండుతున్న పంటలు వాణిజ్య ఉత్పత్తులుగా మార్చడం మార్కెట్ సౌకర్యాలు అవగాహన కలిగించడం తమ ప్రధాన ఉద్దేశ్యంగా తెలిపారు. కృష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ రైతులకు కావలసిన అన్ని రకాలుగా సహాయ సహకారాన్ని అందిస్తుందన్నారు. ప్రభుత్వ మల్టీపర్పస్ భవనంలో నిర్వహించబడింది. ఇప్పటికే మహిళలు సహకార సంఘంగా ఏర్పడి వేరుశనగ వాణిజ్య ఉత్పత్తులు తయారు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆ ఉత్పత్తులను మార్కెటింగ్ చేస్తూ ఉపాధి పొందుతున్నారు. మహిళా సంఘాలు రూ.3.50 లక్షల విలువైన వేరుసెనగ బల్క్ పర్చేజ్ చేసారు. వీటిని చక్కీలు తయారీ, వేరుసెనగ నూనె ఉత్పత్తి కోసం ఉపయోగిస్తారని తెలిపారు. ఈ సంఘంలో 30 మంది మహిళలు (10 మహిళా సంఘాలు/స్వయం సహాయ సంఘాలు) 20 మంది రైతులు, తామినపట్నం గ్రామపంచాయతీ, కాపు మరియు గ్రామ పెద్దలు హాజరయ్యారు. కృష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్, వ్యవసాయ వ్యాపార అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తోంది. వ్యవసాయాన్ని బలోపేతం చేయడం, మహిళా సాధికారతను పెంపొందించడం లక్ష్యంగా కృష్ణపట్నం రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ పనిచేస్తోందిఅని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పి.ఓ షేక్ షాహుల్ హమీద్, అదానీ ఫౌండేషన్ వ్యవసాయ అధికారి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డైరెక్టం, సీఈఓ సిహెచ్ వెంకటేశ్వర్లు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## తులసినాథం నాయుడుకి ఉగాది పురస్కారం

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆరిమాకులపల్లి గ్రామానికి చెందిన పైనేని చిన్న బుచ్చినాయుడు కుమారుడు తులసి నాథం నాయుడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇచ్చే ఉగాది పురస్కారాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఆదివారం విజయవాడలో అందుకున్నాడు. గ్రామీణ ప్రాంతంలో రైతు కుటుంబంలో జన్మించిన ఈయన ఉపాధ్యాయుడిగా పలమనేరులో స్థిరపడ్డాడు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితిని స్థాపించి గ్రామీణ ప్రాంత పాఠశాలలలో విద్యార్థులకు బోధపరుస్తూ, విద్యార్థులకు పోటీలు నిర్వహించి భాషాభివృద్ధికి దోహదం చేస్తున్నారు. ఇప్పటి వరకులక్షా అరవై వేల పుస్తకాలు ఉచితంగా పంచి పెట్టారు. సొంతంగా కళామందిరం నిర్మించినిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తూ, తెలుగు భాషా రక్షణే శ్వాసగా జీవిస్తున్నారు. దీన్ని గుర్తించిన ప్రభుత్వం పైనేని తులసినాదం నాయుడుకి ఉగాది పురస్కారం అందించింది. కార్యక్రమంలో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కార్యదర్శి పుష్ప, కోశాధికారి పైనేని మురళి తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## క్యాన్సర్ బాధితుడికి చిరంజీవి సేవా సంఘం సాయం

**తడ, మేజర్ న్యూస్:** మండలంలోని బోడిలింగాలపాడు గ్రామానికి చెందిన నూలేటి. వెంకటేష్ పేగు క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న చిరంజీవి సేవా సంఘం వారు అతని వైద్య ఖర్చుల నిమిత్తం ఆదివారం చిరు సాయంగా 13,000 రూపాయలను వారి కుటుంబానికి చిరంజీవి సేవా సంఘం సభ్యులు మా భాష, హరిబాబు, కోటి, తేజ అందించడం జరిగింది.

ఈ సందర్భంగా మాభాష మాట్లాడుతూ బాధితుని ఆరోగ్య ఖర్చులకు లక్షల్లో అవసరం ఉండగా ప్రస్తుతానికి తమవంతుగా ఈ చిన్న సాయాన్ని చేయడం జరిగిందని ఇంకా ఎవరైనా దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి బాధిత కుటుంబాన్ని ఆదుకుని సాయం చేయాలని కోరారు.



## రంజాన్ పండుగ మత సామరస్యానికి, కరుణ దాతృత్వానికి ప్రతీక







**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగ ఆధ్యాత్మిక వికాసానికి, సుహృద్భావానికి ప్రతీక అని, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు అని జిల్లా ఇన్చార్జి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్.పి మణికంఠ చందోలు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ప్రభుత్వ విప్ జీడీ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం.థామస్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఆర్ఓ కె.మోహన్ కుమార్ ఆకాంక్షించారు. సామాజిక ప్రేమ,శాంతి, సౌభ్రాతృత్వానికి రంజాన్ పండుగ నిదర్శనమని, ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు అని తెలిపారు.






## ముస్లింలకి ఎస్పీ రంజాన్ శుభాకాంక్షలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇస్లాం మతంలో అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం శాంతి, సహనం, సేవాభావం, సోదరభావాన్ని పెంపొందించే పవిత్ర సమయం, ఈ మాసంలో పవిత్ర ఖురాన్ అవతరించిందని విశ్వసిస్తారు. రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలు పాటిస్తూ ముస్లింలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈద్-ఉల్-ఫితర్ పండుగను ప్రేమ, శాంతి, సౌహార్దంతో జరుపుకోవాలని కోరారు. రంజాన్ పండుగ సందర్భంగా మసీదుల వద్ద భద్రతా ఏర్పాట్లు పటిష్ఠంగా చేపట్టామని, ప్రజలు ప్రశాంతంగా ప్రార్థనలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

# తెలుగుతనం ఉట్టిపడేలా ఉగాది మహొత్సవ వేడుకలు

**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** తెలుగుతనం ఉట్టిపడేలా ఉగాది మహొత్సవ వేడుకలు చిత్తూరు నగరం లోని స్థానిక నాగయ్య కళాక్షేత్రంలో ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక సాంస్కతిక దేవా దాయ ధర్మాశాఖ ఆధ్వర్యం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు విచ్చేశారు. కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం వేద పండితులు చిలకమర్తి వెంకట సుబ్బారావు పంచాంగ శ్రవణం చేశారు. ఆంధ్ర భోజుడు శ్రీ కృష్ణ దేవరాయల కాలం లో భువన విజయం లో గల అష్ట దిగ్గజాల చే జరిగిన కవి సమ్మేళనం ను గుర్తు చేస్తూ ఈనాటి తరానికి తెలుగు భాష ప్రాముఖ్యత ను వివరిస్తూ అష్ట దిగ్గజాలు వారి కవితా ప్రావీణ్యత ను ప్రదర్శిస్తూ దేశ భాషలందు తెలుగు లెస్స అంటూ కొనియాడారు. జై తెలుగు తల్లి అంటూ చిన్నారులు జై కొట్టారు. చిన్నారులచే జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అందరికీ మంచి జరగాలని కోరు కుంటున్నట్లు తెలిపారు. మన సంస్కృతి, సాంప్రదా





యాలను కాపాడు కోవాలని,అభివృద్ధి చేయాలని తెలిపారు. మన సంస్కృతిసాంప్రదాయాలను, పెద్దలను పిల్లలు గౌర వించు కొనేలా అలవరచాలని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్ పి మాట్లాడుతూ నేటి తరం పిల్లలకు మాతృభాష తెలుగు ను చదవడం, రాయడం నేర్పాలన్నారు.,మన సంస్కృతి, సాంప్రదాయాలను పిల్లల కు అలవరించాలని తెలిపారు. చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత మాట్లాడుతూ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు. రాష్ట్ర అభివృద్ధి కి రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక విజన్‌తో ముందుకు వెళుతున్నారని తెలిపారు. మన సాంప్రదాయాలను పిల్లలకు తెలియజేసేలా కృషి చేయాల న్నారు. డి ఆర్ ఓ కె.మోహన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉగాది మహొత్సవ వేడుకలను నిర్వహించడం జరిగిందని,కవి సమ్మేళనం ను విద్యా శాఖ మరియు సమగ్ర శాఖ అధికారులు ఆకట్టు కోనేలా ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్ పి,డి ఆర్ ఓ, చుడా చైర్ పర్సన్,సమగ్ర శిక్ష ఏ పి సి,చిత్తూరు ఆర్ డి ఓ,టూరిజం మేనేజర్, దేవాదాయ శాఖ అధికారులకు సన్మాన కార్యక్రమం జరిగింది. అష్ట దిగ్గజాలుగా కవి సమ్మేళనంలో పాల్గొన్న పండితులను ముఖ్య అతిథులు ఘనంగా సన్మానించారు. దేవాదాయ శాఖ చే ఎంపిక చేయబడ్డ పండితులకు, పురోహితులకు,కవులు, పండితులకు సన్మాన కార్యక్రమం ముఖ్య అతిథుల చేతుల మీదుగా జరిగింది, ఉగాది పండుగ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో ఎంపిక కాబడ్డ విద్యార్థుల విద్యార్థులకు ప్రశంసా పత్రాలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన చిన్నారులకు ప్రశంసా పత్రాలు,మెమెంటో లు ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. టెర్రకోట బొమ్మల తయారు చేసేవారిని, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు లను సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమం లో సమగ్ర శిక్ష ఏ పి సి వెంకట రమణ, జిల్లా దేవాదాయ శాఖ అధికారి చిట్టెమ్మ, కలెక్టరేట్ ఏ ఓ కుల శేఖర్,చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు, టూరిజం మేనేజర్ గౌరీ, సంబంధిత అధికారులు, పుర ప్రముఖులు,ప్రజలు పాల్గొన్నారు.



# తెలుగుదనం ఉట్టిపడేలా శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు



**- మన సంస్కృతి సాంప్రదాయాలు వారసత్వానికి చిహ్నాలు**
**- జిల్లాలోని ప్రజలు అందరికీ మంచి ఆయు ఆరోగ్యాలు అష్టైశ్వర్యాలు, ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలు వెల్లి విరియాలి**
**- జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** మన సంస్కృతి, వేద విజ్ఞానం, సనాతన సాంప్రదాయం వారసత్వంగా కొనసాగించాలని శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకల సందర్భంగా తిరుపతి జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. ఆదివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటక సాంస్కృతిక (సా.అ.భా) శాఖ, జిల్లా కలెక్టర్ చైర్మన్ పర్యాటకశాఖ మండలి తిరుపతి వారి ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు 2025 తిరుపతి లోని కచ్చపి ఆడిటోరియం నందు ఘనంగా జరిగాయి. కచ్చపి ఆడిటోరియం చేరుకున్న జిల్లా సంయుక్త కలెక్టర్ వేద పండితుల మంత్రాలు, నాద స్వరాల నడుమ సాదరంగా అధికారులు ఆహ్వానించారు. ముందుగా వేద పండితులు గణపతి పూజ నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి ఉగాది వేడుకల కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కూచిపూడి నృత్యం, జానపద, సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం సంస్కృత వేద విద్యాలయం ఆచార్యులు భావ నారాయణాచార్యులు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్ఫూర్తితో మనం ఉగాది ఉత్సవాలు జరుపుకుంటున్నామని, ప్రజలు అందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి మూలాలను మనం ఎప్పటికీ గుర్తు పెట్టుకొని నడుచుకోవాలి అని అన్నారు. ఉగాది పచ్చడి షడ్రుచులు మన జీవితంలో అన్ని భావాల సమ్మిళితాన్ని సూచిస్తాయని, పిల్లలు పెద్దలు అందరూ కూడా తమ జీవితంలో గెలుపు ఓటమి, సంతోషం దుఃఖం అన్నింటినీ సమానంగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. జిల్లాలోని ప్రజలు అందరికీ మంచి ఆయు ఆరోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని, ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలు వెల్లి విరియాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అందరూ ఉగాది పచ్చడి సేవించారు. గత శనివారం నిర్వహించిన శాస్త్రీయ నృత్యం, జానపద నృత్యం, శాస్త్రీయ సంగీతం , లలిత సంగీతం, జానపద సంగీతం, వాద్య సంగీతం వీణ, వేణువు, వయోలిన్, గిటార్, కీబోర్డ్, మృదంగం, తబలా వాద్య బృందం జూనియర్స్ 14 నుండి 20 సంవత్సరాలు, సబ్ జూనియర్స్ 21 నుండి 27 సంవత్సరాలు మరియు సీనియర్స్28 నుండి 34 సంవత్సరాల వారి పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ నరసింహులు, ఆర్డీ పర్యాటక శాఖ డా. రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ సుగుణమ్మ తో కలిసి అందచేశారు. అంతేకాకుండా ఉగాది ప్రతిభా పురస్కారాలు పది మందికి ముఖ్య అతిథి చేతుల మీదుగా అందచేశారు. అందులో సాహిత్య రంగం నుండి డాక్టర్ వి కృష్ణవేణి, సంగీత రంగం నుండి ఎం సుధాకర్, అవధానం ఉప్పుదడియం భరత్ శర్మ, వాయిద్యం డాక్టర్ వెంకటరామిరెడ్డి, డాక్టర్ టి భారతి, డాక్టర్ ఉషా కళావత్, సామాజిక సేవ నుండి డాక్టర్ పైడి అంకయ్య, రాష్ట్రీయ సేవా సమితి, జి బాలకృష్ణారెడ్డి, పర్యావరణ పరిరక్షణ రంగం నుండి పాలేటి శివాజీని శాలువాతో సత్కరించి జ్ఞాపికను సర్టిఫికెట్ ను అందజేశారు. ఈ సందర్భంగా జెసి ని పలువురు అధికారులను మాజీ ఎమ్మెల్యే ని శాలువా కప్పి మొమెంటో అందజేసి సత్కరించారు. అనంతరం కవి సమ్మేళనం నిర్వహించారు. పలువురు ఉగాది విశిష్టతను, తెలుగు సంస్కృతిని, ప్రాసస్త్యాన్ని, వైభవాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ రామచంద్ర రెడ్డి జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాలకొండయ్య తిరుపతి నగరపాలక సంస్థ అమరయ్య, పర్యాటక, దేవాదాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# భువనమ్మ కష్టానికి ఫలితంగా స్కోచ్ అవార్డు : విప్ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అమ్మగారికి స్కోచ్ అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందని తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అమ్మ కష్టానికి ఫలితంగా స్కోచ్ అవార్డు వచ్చిందన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న న్యూట్రిపుల్ యాప్ ద్వారా ప్రజలు డైట్, ఆరోగ్యం పట్ల సూచనలు సలహాలు అందించడంతో శనివారం ఢిల్లీలో నిర్వహించిన స్కోచ్ అవార్డు కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ తో పాటు నారా భువనమ్మకు ఈ అవార్డు వచ్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ భువనమ్మకు అభినందనలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆ కలియుగ వెంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పి వి. హర్షవర్ధన్ రాజు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రంజాన్ నెల శాంతి సహనం సోదరత్వాన్ని పెంపొందింప చేస్తుందని రంజాన్ నెల ఇస్లాంలో ఎంతో పవిత్రమైందని ఈ మాసంలోనే పవిత్ర ఖురాన్ కూడా ఆవిర్భవించినదని ప్రతి ముస్లిం కూడా ఈ మాసంలో ఉపవాసాలు ఉండి దానధర్మాలు చేసి రంజాన్ పండుగ ఔన్యత్యాన్ని చాటుకుంటారు. రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగ రోజు ప్రతి ఒక్క ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి. రంజాన్ రోజున ప్రార్థన స్థలాలలో వద్ద పూర్తి స్థాయి లో బందోబస్తు ఎర్పాటు చేశాము.

## నాద నీరాజనం వేదికపై వైభవంగా ఉగాది కవి సమ్మేళనం

**తిరుమల, మేజర్‌న్యూస్:** విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు తిరుమలలోని శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న నాద నీరాజనం వేదికపై కవి సమ్మేళనం కార్యక్రమం వైభవంగా జరిగింది. టీటీడీ ఎస్వీబీసీ ఛానల్ ఆధ్వర్యంలో షడ్రుచుల సమ్మేళనం, సప్త పర్వత సమ్మేళనంగా ఈ కార్యక్రమం సాగింది. కవులు, అవధానులైన సురభి శంకర శర్మ, అన్నాపంతుల జగన్నాథరావు, డాక్టర్ మైలవరపు మురళీకృష్ణ, ఎస్. సాయిప్రసాద్, పొన్నెగంటి సూర్య నారాయణ, కుమారి సురభి బాల రాఘవ సుహార్షిణి, చింతా రామకృష్ణ రావు తెలుగు భాష వైభవం, మన సంస్కృతి, సాంప్రదాయాలు, టీటీడీ భక్తులకు చేస్తున్న సేవలపై పద్యాల రూపంలో వివరించారు.



## డీటీ వెంకట సుబ్బయ్యకు ఎమ్మెల్యే ఆదిమూలం పరామర్శ



**సత్యవేడు మేజర్‌న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతున్న డీప్యూటీ తహశీల్దార్ వెంకట సుబ్బయ్యకు తిరుపతి మారుతి శాస్త్ర చికిత్స జరిగింది. సమాచారం తెలుసు కున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆదివారం మధ్యాహ్నం తిరుపతిలోని మారుతి హాస్పిటల్ కు చేరుకొని చికిత్స పొందుతున్న డిటి వెంకటసుబ్బయ్యను పరామర్శించారు. ఆయన తాజా ఆరోగ్య పరిస్థితిని హాస్పిటల్ వైద్యులలో అడిగి తెలుసుకొని, బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ముని చంద్ర నాయుడు, రవి నాయుడు, కార్తీక్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతల మట్టి అక్రమ రవాణా

- సెలవు దినాలలో ఎంచక్కా పనికానిస్తున్న వైసీపీ నేతలు
- అడ్డుకున్న గ్రామస్తులపై వైసిపి సర్పంచ్ వారి అనుచరుల హుకుం
- ఊరు పేరు తెలియని పేపర్ కు రిపోర్టర్ అని చెప్పు కుంటూ మట్టి దందాకు అండ
- ఎట్టకేలకు అనుమతి లేని మట్టి రవాణాను అడ్డుకున్న కుక్కంబాకం గ్రామ యువత

**బుచ్చినాయుడు కండ్రిగ మేజర్‌న్యూస్:** మండలంలోని కుక్కంబాకం పంచాయతీలో సర్పంచ్ మరియు వారి అనుచరులు జెసిబి పెట్టి దాదాపు పది ట్రాక్టర్లతో మట్టిని వారి వారి వ్యక్తిగత అవసరాల కోసం అమ్ముకుంటున్నారు. అది కూడా ఎటువంటి అధికారుల అనుమతులు లేకుండా మరియు సెలవదినాలను అదునగా చూసుకొని అధికారులు అందుబాటులో ఉండరు అని సమాచారం తెలుసుకుని ఏం చక్క పని కానిస్తున్నారు. అది తెలుసుకున్న గ్రామస్తులు వెళ్లి సామాన్యులైన మేము తోలుకోవాలంటేనే రూల్స్ వర్తిస్తాయి. వైసిపి సర్పంచులకి నాయకులకు వర్తించవా అని ప్రశ్నించగా వారిని అనరాని మాటలతో దూషించడమే కాకుండా మీకు చేతనైంది చేసుకోండి మేము ఆపేదే లేదు అని బెదిరించారు. దానితో గ్రామస్తులు చేసేదేమీ లేక బాధపడుతూ గ్రామంలోకి వచ్చి అక్కడ ఉన్న తెదేపా నాయకులకి, గ్రామ యువకులకు చెప్పగా గ్రామ యువత చొరవ చూపి వైసిపి నేతల మట్టి అక్రమ రవాణాకు చెక్ పెట్టారు. కుక్కంబాకం గ్రామ యువత సంబంధిత అధికారులకి, పోలీసు వారికి తెలియపరిచారు. సీఐ ఆదేశాల మేరకు జెసిబిను, ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి కేసు కడుతున్నామని చెప్పారు. బి ఎన్ కండ్రిగ మండల సంబంధిత అధికారులు దీనిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.



## జిల్లా మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ





**నగరి, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల, నందు మదర్ అండ్ చైల్డ్ బిల్డింగ్ మీటింగ్ హాల్ నందు జిల్లా అధ్యక్షులు వెంకటేశ్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరి బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజు నాయుడు రాష్ట్ర రాష్ట్ర ఉపాధ్యక్షులు సరోజ పర్యవేక్షణలో చిత్తూరు జిల్లా మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కార్యవర్గంలో చిత్తూరు జిల్లా మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులుగా టీ కోదండయ్య చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా కే వెంకటేష్ జిల్లా సెక్రటరీ ఏం రాధ, కోశాధికారి నిజాముద్దీన్ ఎన్నుకోవడం జరిగినది. ఉపాధ్యక్షులుగా హేమలతా దాము రాజశేఖర్ విజయ్ కుమార్ దీప జిల్లా జాయింట్ సెక్రటరీలుగా రాజశేఖర్ నాగూర్ భాష జై చంద్ర వాణి తో పాటు 23 మంది జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగస్తుల సమస్యలపైనా, నూతన పిఆర్సి కమిటీ ఏర్పాటు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ రిలైజేషన్ చేయాలని సర్వీసింగ్ పట్టి ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని అలాగే పది సంవత్సరాలు పైబడి సీనియర్స్ ఉన్నటువంటి వాళ్ళని రెగ్యులర్ చేయాలని లేని పక్షంలో కాంట్రాక్ట్ బేసిస్ లో తీసుకోవాలని సమాన పనికి సమాన వేతనం కల్పించాలని మెడికల్ హెల్త్ విభాగంలో కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ వ్యవస్థని రద్దుపరిచి అందరిని రెగ్యులైజేషన్ చేయాలని అనేక సమస్యలపై చిత్తూరు జిల్లాలో మెడికల్ ఎంప్లాయిస్ అందరినీ కలుపుకొని బహుశా కార్యచరణలు



పొందించుకొని పోరాడుతామని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిధర్ మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ కి 35 రోజులు సాధారణ అమ్మ లీవులు మంజూరు చేయాలని వీక్లీ ఆఫ్ కల్పించాలని కోరడమైనది ,ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గిరిబాబు వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజు నాయుడు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సరోజమ్మ జిల్లా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కోదండయ్య చిత్తూరు పట్టణ కార్యదర్శి దాసరి చంద్ర జిల్లా అధ్యక్షులు వెంకటేష్, జిల్లా కార్యదర్శి రాధా జిల్లా సెక్రెటరీ బ్రాంచ్ ప్రెసిడెంట్ కె జై చంద్రకుమార్ శోభ సుచరిత ధనలక్ష్మి జయ కుమార్ రామకృష్ణమ్మ ఫాతిమా జగదీష్ తదితరులు పాల్గొనడం జరిగినది.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ఉగాది సంబరాలు

### - ఈఓ టి బాపిరెడ్డి

**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో విశ్వ వసు తెలుగు నూతన సంవత్సరం ఉగాది సందర్భంగా శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామికి వేద పండితులు. అర్చకులు ప్రత్యేక అభిషేకాలను వైభవంగా నిర్వహించారు. శివయ్య భక్తుడైన భక్తకన్నప్పకు పట్టు వస్త్రాలు సమర్పించారు. దేవస్థానంలో భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి. బాబిరెడ్డి, డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, సూపరిండెంట్ అండ్ సి. ఎస్. ఓ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్. ప్రధాన అర్చకులు. ఉప ప్రధాన అర్చకులు. పౌరోహితులు వేద పండితులు. భక్తులు పాల్గొన్నారు.






# పట్టుకో... పట్టుకో... పెద్దబైలులో జల్లికట్టు జోరు

## పరుగులు తీసిన కోడెగిత్తలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం మండలం పెద్దబయలు గ్రామంలో జల్లికట్టు ఆదివారం జోరందుకుంది. జల్లికట్టులో పాల్గొనడానికి కోడె గిత్తలను అధిక సంఖ్యలో తీసుకువచ్చారు. కోడెగిత్తలను అందంగా అలంకరించారు. కొమ్ములకు వివిధ ఆకృతులతో కూడిన చెక్క పట్టిలను కట్టారు. అల్లెను ఏర్పాటు చేసి అల్లె నుండి కోడెగిత్తలను జనం పైకి వదిలారు. కోడెగిత్తలను నిలువరించడానికి పెద్ద సంఖ్యలో యువకులు పోటీలు పడ్డారు. గిత్తలను నిలువురించే ప్రయత్నంలో యువకులు కిందపడి స్వల్ప గాయాలయ్యాయి. కోడె గిత్తలను నిలువురించి బహుమతులు దక్కించుకున్న యువకులు కేరింతలు కొడుతూ విన్యాసాలు



ప్రదర్శించారు. జల్లికట్టును వీక్షించడానికి అధిక సంఖ్యలో జనం పాల్గొనడంతో పెద్దబయలు గ్రామం జనసంద్రంగా మారింది. జల్లికట్టును వీక్షించడానికి ప్రజలు గ్రామంలోని మిద్దెలను, చెట్లను ఆశ్రయించారు.





# ముఖ్యమంత్రికి శ్రీవారి తీర్థప్రసాదాలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఆదివారం టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ జె.శ్యామలరావు శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో విశ్వా వసునామ తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా మర్యాద పూర్వకంగా చైర్మన్, ఈఓ కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి శేషవస్త్రం, శ్రీవారి తీర్థప్రసాదాలను చైర్మన్, ఈవో కలిసి అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.



# ఐఐఎస్ఇఆర్ తిరుపతిలో ఐఏటీ 2025 నిర్వహణ బాధ్యతలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ దేశంలో నాణ్యత గల విజ్ఞాన విద్యను ప్రోత్సహించడానికి స్థాపించబడ్డాయి. దీని ద్వారా, దేశాన్ని గొప్ప దేశంగా మారేలా చేసే నవ-ఆవిష్కరణలను ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యం. న్యూ ఢిల్లీ లోని విద్యాశాఖ దేశవ్యాప్తంగా 7లను ఆధునిక ప్రయోగ శాలలతో, ప్రధాన కార్యక్రమంతో స్థాపించింది. బయోలజీ, కెమిస్ట్రీ, ఎర్త్ క్లైమేట్ సైన్సెస్, మ్యాథమెటిక్స్, హ్యూమానిటీస్, ఫిజిక్స్ వంటి విభాగాలు ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లలో ప్రధానంగా ఉన్నాయి. తమ విద్యార్థులను దేశవ్యాప్తంగా నిర్వహించే ప్రవేశ పరీక్ష అయిన అప్టిట్యూడ్ టెస్ట్" ద్వారా ఎంపిక చేస్తాయి. ఆన్‌లైన్ అప్లికేషన్లు మార్చి 10న ప్రారంభమై, ఏప్రిల్ 15న ముగుస్తాయి. పరీక్ష మే 25, 2025న జరుగు తుంది. మొత్తం 60 ప్రశ్నలు ఉంటాయి బయోలజీ, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్ నుండి ప్రతి ఒక్కదానిలో 15 ప్రశ్నలు. పరీక్ష సమయం 180 నిమిషాలు. పరీక్షా ఫలితాలు వెలువడిన తర్వాత, కౌన్సెలింగ్ ప్రక్రియ ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తాయి. ఇది జూలై/ఆగస్టు 2025లో జరుగుతుంది. తమ విద్యార్థులకు అధునాతన శాస్త్ర విద్యను అందిస్తాయి, దీని ద్వారా వారు విదేశీ విశ్వవిద్యాల యాలు, భారతదేశంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు, వంటి ప్రఖ్యాత సంస్థలలో తమ భవిష్యత్తును కొనసాగించడానికి అవకాశం పొందుతారు. అధ్యాప కులు సాధారణంగా యూరోప్, అమెరికా విశ్వవిద్యాలయాల పోస్ట్-డాక్ పూర్తి చేసినవారై ఉంటారు. వారిలో చాలా మంది అత్యున్నత శాస్త్రీయ పురస్కారాలను పొందారు. ప్రయోగశాలల అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. భారతదేశం నలుమూలల నుండి విద్యార్థులను ఆకర్షించడమే కాకుండా, ఆస్ట్రేలియా, జర్మనీ, ఫ్రాన్స్, వంటి దేశాల విశ్వవిద్యాలయాలతో అనేక సహకార పరిశోధనా ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. గత వారం, అన్ని అమెరికాలోని యూనివర్శిటీ ఆఫ్ బఫెలోతో ఉమ్మడి కుదుర్చుకున్నాయి. తిరుపతి ఇప్పుడు 2025 నిర్వహణకు బాధ్యత వహిస్తోంది. మద్రాస్ తమ సైన్స్ ప్రోగ్రామ్‌లకు, బెంగుళూరు తమ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లకు ఈ పరీక్షను ఉపయోగించు కుంటున్నాయి. తిరుపతి డైరెక్టర్, ప్రొఫెసర్ సంతోను భట్టాచార్య, 2025 పరీక్ష రాసే విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు అధునాతన శాస్త్ర విద్యను సద్వినియోగం చేసుకొని, తమ వృత్తిపథంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆహ్వానిస్తున్నారు.

# ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ముస్లిం సోదర సోదరీమణులకు పవిత్ర రంజాన్ పండుగ (ఈద్ - ఉల్ - ఫితర్) శుభాకాంక్షలు తెలుపుతూ భక్తి శ్రద్ధలతో సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఇంచార్జి మంత్రి రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్య ప్రసాద్, జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్, జిల్లా ఎస్.పి వి.హర్ష వర్ధన్ రాజు, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, ఎంఎల్‌ఏలు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డీఆర్ఓ నరసింహులు తదితరులు తెలిపారు.









రంజాన్ పండుగ ఈద్-ఉల్-ఫితర్ అన్నది ముస్లిములు జరుపుకునే ముఖ్యమైన పండుగ అని, ఇది ముస్లింలు పవిత్ర ఉపవాసాలతో గడిపే రంజాన్ నెలకు ముగింపు రోజు అని, సఖ్యతకు, త్యాగానికి ప్రతీక అని, ముస్లిం సోదర సోదరీమణులు సుఖ సంతోషాలతో సుహృద్భావ వాతావరణంలో పండుగను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

# శ్రీవారి ఆలయంలో వైభవంగా ఉగాది ఆస్థానం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో ఆదివారం విశ్వావసునామ సంవత్సర ఉగాది ఆస్థానం వైభవంగా జరిగింది. ఉదయం సుప్రభాతం అనంతరం శుద్ధి నిర్వహించారు. ఆ తరువాత శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామివారికి, విష్వక్సేనుల వారికి విశేష సమర్పణ చేశారు. విమాన ప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశించారు. ఆ తరువాత శ్రీవారి మూలవిరాట్టుకు, ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపజేశారు. అనంతరం పంచాంగ శ్రవణం జరిగింది. బంగారు వాకిలి వద్ద ఆగమపండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా ఉగాది ఆస్థానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులువురు బోర్డు సభ్యులు పాల్గొన్నారు. అనంతరం టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి మీడియాతో మాట్లాడుతూ దేశ, విదేశాలలో ఉండే తెలుగు ప్రజలకు నూతన విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ ప్రాకారం అంతటా పచ్చటి తోరణాలతో శోభాయమానంగా తీర్చిదిద్దినట్లు తెలియజేశారు. వేదమంత్రోచ్చారణ నడుమ కన్నుల పండుగగా ఉగాది ఆస్థానం నిర్వహించామన్నారు.



ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232